


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



## నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 9 ఫిబ్రవరి 2025 5 పేజీలు





# పల్లెల్లో ఇక "పంచాయతీ" లొల్లి..!

- నేతల ప్రసన్నం కోసం గ్రామీణ లీడర్ల పాట్లు.
- నూతన రాజకీయ ఒరవడికి కాంగ్రెస్ నాంది.
- కుల గణన ఆధారంగా రిజర్వేషన్..?
- హామీ నిలబెట్టుకున్న కాంగ్రెస్ సర్కారు

**సూర్య కామారెడ్డి**

పల్లెల్లో ఇక పంచాయతీ ఎన్నికల వేడి మొదలు కానుంది.. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల జాతరకు తెర లేపే అవకాశం ఉండడంతో గ్రామీణ స్థాయిలో అవకాశం కోసం ఎదురుచూస్తున్న లీడర్లంతా నేతల ప్రసన్నం కోసం పాట్లు పడే పరిస్థితి కనిపిస్తోంది. సాధారణ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన ను పూర్తిచేసి.. దాని ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధపడనుండడం రాజకీయాల్లో నూతన ఒరవడికి నాంది పలికింది..

2లో..



### ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల

## పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**- పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలకు జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో శనివారం మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి (మిగతా 2లో)







### ఎన్నికలను పకడ్బందీగా, ఎన్నికల కమిషన్

## మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి**

మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికల దృష్ట్యా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీఓ, ఏపీఓ, ఓపిఓ లకు మొదటి దఫా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను పకడ్బందీగా, ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 27 న జరుగనున్న మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోసం కేటాయించిన సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. శిక్షణ తరగతులలో తెలిపిన ప్రకారంగా విధులకు హాజరుకావాలని తెలిపారు. ఈ నెల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని, ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు ఆయా సామాగ్రిని తీసుకొని పరిశీలించికొని, కేటాయించిన (మిగతా 2లో)



# పల్లెల్లో ఇక "పంచాయతీ" లొల్లి..!

**సూర్య కామారెడ్డి**

**- చారిత్రాత్మక నిర్ణయంగా కుల గణన.**

దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సమగ్ర కుటుంబ సర్వే కుల గణన ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసి ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చెప్పడమే కాదు చేసి చూపిస్తామని నిరూపించుకుంది.. రాష్ట్ర మంత్రివర్గం కుల గణన సర్వేను ఆమోదించి రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని దశాబ్దాల కాలంగా చేస్తున్న బీసీల పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం స్థానిక సంస్థల్లో అవకాశం కల్పిస్తామని ప్రకటించి రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించింది. పార్టీలలోని బీసీలంతా ఐక్యరాగంతో ఉద్యమిస్తున్న తరుణంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో బిసి డిక్లరేషన్ తో కుల గణన చేసి తీరుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. దేశంలోనే 1931లో కుల గణన నిర్వహించగా, అప్పటినుండి ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో కుల గణన చేయలేదు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాట నిలబెట్టుకొని ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన ఒరవడి సృష్టించింది.

**- 56 శాతంగా బీసీల గుర్తింపు.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ కుల గణన ఆర్థిక సర్వే నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే ప్రకారం రాష్ట్రంలో 56.33 శాతం బీసీలున్నట్లు తేల్చి చెప్పారు. 2014లో బీసీ జనాభా 51శాతం ఉండగా సమగ్ర కుటుంబ కులగనన సర్వే ప్రకారం బీసీలు 46.25 శాతం ఉండగా మైనార్టీ బీసీలు 10.08 అంతా కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా 56.33 శాతం ఉన్నట్లు కుల గణన సర్వే నివేదిక తేల్చి చెప్పింది. జనాభాలో సగానికి పైగా బీసీలే ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం కల్పిస్తామని, దీనిని స్థానిక సమరంలో అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. దీంతో రాష్ట్రంలోని అన్ని పార్టీలు సైతం బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించకపోతే ఎన్నికల్లో నష్టపోయే ప్రమాదం ఉంది. చట్ట ప్రకారంగా కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాలి అందుకు పార్టీ పరంగా కేటాయించేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది ప్రతిపక్ష పార్టీలు ఏ మేరకు పార్టీ పరంగా బీసీలకు సీట్లు కేటాయిస్తారో రేపు జరగబోయే ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.

## శాసనమండలిలో గళం విప్పుతా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా....

### - ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కామారెడ్డి జిల్లాశాఖా ఆధ్వర్యంలోకార్యనిర్వకవర్గ సమావేశ శుక్రవారం రోజున జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవ రెడ్డి అద్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉపాధ్యా MLC అభ్యర్థి మల్కాకొమురయ్య, పట్టభద్రుల MLC అభ్యర్థి అంజి రెడ్డి , పాల్గొని వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. TPUS రాష్ట్రఅధ్యక్షులు హన్మంతరావు,రాష్ట్రఅదనపు ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రెడ్డి రాబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జాతీయ వాద విధానాన్ని అనుకరిస్తున్న అభ్యర్థుల ను బలపరుద్దామని వివరించారు ,వారికి సంపూర్ణ మద్దతు తపస్ నుండి ఉంటుందని వారుతెలిపారు, . టీచర్ల సమస్యల పరిష్కారానికై శాసనమండలిలో గళం విప్పుతామని, సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో , తపస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ హనుమంతరావు గారితో పాటు తపస్ జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొనేకర్ సంతోష్, రాష్ట్ర బాధ్యులు రామచంద్రం, భాస్కరాచారి. జిల్లా భాద్యులు ఆంజనేయులు, సత్యనారాయణ, సంతోష్, అన్ని మండలాల అద్యక్ష, కార్యదర్శులు , ఉపాధ్యాయులుగా ,పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి


**(మొదటి పేజి తరువాయి)**

ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించు కోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్లు హన్మాండ్లు, వర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. శిక్షణ తరగతుల్లో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల తహసీల్దార్లు, పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఓ.పీ.ఓలు పాల్గొన్నారు.

## కుల సంఘాల బలోపేతం కోసం ఎమ్మెల్యే కృషి

**సూర్య- బిక్కనూర్**

కుల సంఘాల బలోపేతం కోసం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి తన వంతు కృషి చేస్తున్నారని, నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకుడు తేలు శ్రీనివాస్ చెప్పారు. శనివారం మండలంలోని కాచాపూర్ గ్రామంలో గౌడ సంఘ ఆవరణలో ఎమ్మెల్యే సొంత నిధులతో నిర్మిస్తున్న సిసి స్లాబు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు గ్రామ గౌడ సంఘ సభ్యులకు ఇచ్చిన హామీ మేరకు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు శ్రీధర్ రెడ్డి,బిజెపి గ్రామ అధ్యక్షుడు అనిల్ కుమార్,జోగు శివరాజు బురిగారి నర్సింలు,కామినేని సంతోష్ రెడ్డి,మోతే అంజన్ రెడ్డి,గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్నికలను పకడ్బందీగా, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలి

**(మొదటి పేజి తరువాయి)**

పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేసిన వాహనాల్లో వెళ్ళాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తదుపరి ప్రిసైడింగ్ అధికారి, పోలింగ్ సిబ్బంది ఎజెంట్లకు సీటింగ్ ఏర్పాట్లు, సీక్రెట్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 27 న జరిగే ఎన్నికలు ఉదయం 8 గంటల నుండీ సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కు ముందు మాక్ పోలింగ్ ఎజెంట్ల సమక్షంలో నిర్వహించాలని, బ్యాలెట్ బాక్స్ లకు సీలింగ్ వేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు బయటి వ్యక్తుల ఎవరిని కూడా అనుమతించకూడదని, 200 మీటర్ల లోపు ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు. ప్రతీ 2 గంటలకు ఒకసారి పోలింగ్ వివరాలు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ప్రిసైడింగ్ అధికారి డైరీ సిద్ధం చేయాలని, అన్ని రిపోర్టులు తో పాటు, సీల్ వేసిన బ్యాలెట్ బాక్స్ లను రిసెప్షన్ కౌంటర్ లో అందజేయాలని తెలిపారు. ఈ శిక్షణలో ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు నిర్వహించాల్సిన బాధ్యతలు, విధుల గురించి మాస్టర్ ట్రెయినర్స్ రామకృష్ణ, లక్ష్మణ్ లు వివరించారు. బ్యాలెట్ బాక్స్ సీలింగ్, వినియోగం పై ప్రాక్టికల్ గా వివరించారు. రెండవ శిక్షణ త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని సీపీఓ రాజారాం తెలిపారు. శిక్షణ తరగతులు హాజరు కాని ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ మన్నె ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బా బాలికలకు వైద్య పరీక్షలు

**సూర్య రెంజల్**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ శ్యామల తెలిపారు. శనివారం పాఠశాలలోని విద్యార్థులకు రక్తహీనత మరియు ఇతర వ్యాధులపై వైద్య పరీక్షలు చేపట్టినట్లు ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి విజయ్ భాస్కర్ తెలిపారు. 200 మంది విద్యార్థులకు రక్తహీనత లోపంపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తో పాటు ఐరన్ ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం వైద్య పరీక్ష రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఎన్ఎం మంజుల ఉపాధ్యాయురాలు స్వప్న, రూప, స్రవంతి, శ్రీలత విద్యార్థినిలు ఉన్నారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ

**సూర్య మోర్తాడ్**

మండల కేంద్రంలో ఆదర్శ విప్లవోద్యమ నేత కామ్రేడ్ కె. యాదగిరి సంస్మరణ సభ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సభ అనంతరం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి. దేవారం మాట్లాడుతూ మోర్తాడ్, సిరికొండ, భీంగల్ పాత తాలూకా పరిధిలో పెత్తందార్ల దోపిడీకి వ్యతిరేకంగా విప్లవ పోరాటాలు చేసి ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు యోధుడుగా నిలిచారన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాణం కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. కామ్రేడ్ యాదగిరి జిల్లా స్థాయిలో విప్లవోద్యమ నిర్మాణ బాటకు పునాదులు వేసిన మూలస్థంభం లాంటి వాడన్నారు. వందల మంది కార్యకర్తలను తీర్చిదిద్దిన ఆదర్శ ప్రాయుడని అన్నారు. నేటి యువతకు సైతం ఆదర్శనంగా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి జి. కిషన్, జిల్లా నాయకులు ఎస్. సురేష్ , వి. సత్తెక్క, డివిజన్ నాయకులు బి. కిషన్, ఏ. అశోక్, ప్రజా సంఘం నాయకులు దయాల్ సింగ్, దశరథ్, పద్మ, రాజన్న, నర్సయ్య, అంజలి, లక్ష్మి, రాదక్కా జమున, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణకు ద్రోహం - బడా బాబులకు భోజ్యం

## - కేంద్ర బడ్జెట్ను వ్యతిరేకిస్తూ... ప్రజాసంఘాల మహా ధర్నా ను జయప్రదం చేద్దాం

**సూర్య ఇందూరు**

నిజామాబాద్ సిఐటియు జిల్లా కార్యాలయంలో ప్రజాసంఘాల ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకటేష్ లు మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 10, ఉ.10 గంటలకు, ఇందిరాపార్కు, హైదరాబాద్. మహాధర్నను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎంఎస్పి చట్టం తెచ్చేది లేదని, అందుకవసరమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1న పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ స్పష్టం చేసింది. రైతన్నలను మార్కెట్ శక్తుల దోపిడీకి వదిలేసింది. ఎరువుల సబ్సిడీలో కోత పెట్టి ధరల పెరుగుదలకు కారణమయింది. రైతుల ఆత్మహత్యలను నివారించడానికి ఋణ విమోచన చట్టం ప్రకటించలేదు. ఋణ మాఫీ మాటే ఎత్తలేదు. రెండు లక్షల కోట్లు కేటాయించాల్సిన గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేవలం 86వేల కోట్లు కేటాయించింది. ఇవి సరిపోవు. రెడు లక్షల కోట్లు కేటాయించాలి. భారతీయ బీమా




రంగంలో 100శాతం ఎఫ్ఐ ప్రకటించి విదేశీ కార్పొరేట్ల చేతుల్లోకి పెట్టేందుకు సిద్ధమైంది. దేశ ప్రజల పొదుపుని స్వాహా చేసేందుకు విదేశీ కంపెనీలకు అప్పగించడం దేశభక్తి కాదు విదేశీ భక్తి. విద్యుత్తు రంగాన్ని కూడా ప్రైవేటీకరించాలని ప్రతిపాదించారు. ఈ చర్యలు దేశ అభివృద్ధికి ఆటంకమే కాకుండా సాధారణ ప్రజల జీవితాల మీద మోయలేని భారంగా తయారవుతాయి. కార్మికుల కనీస వేతనాల పెంపుదలకు గానీ, ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదలకు గానీ ఈ బడ్జెట్లో ఎటువంటి ప్రతిపాదనలు లేవు. పైగా యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోడ్స్ను అమలు జరపాలని, సరళీకృత విధానాల అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించారు. 12 గంటల పని విధానంపై ఇటీవల కార్పొరేట్లు పదేపదే మాట్లాడుతున్నారు. క్షేత్రస్థాయిలో వైద్యసేవలందించే ఆశాల ప్రసక్తి లేదు. పెరుగుతున్న ధరలు, అవసరాలకను గుణంగా ఐసిడిఎస్కు కేటాయింపులు లేవు. స్కీమ్ వర్కర్ల క్రమబద్ధీకరణ గురించి గానీ, 40 కోట్ల మంది అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలు బడ్జెట్లో లేవు. 16 శాతం జనాభా ఉన్న ఎస్సీలకు కేవలం 5శాతం, 15 శాతంగా ఉన్న మైనారిటీల సంక్షేమానికి కేవలం 0.05 మాత్రమే బడ్జెట్లో నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నది. బీసీ సంక్షేమం ఊసే లేదు. స్త్రీ, శుశు సంక్షేమాభివృద్ధికి కేటాయింపులు నామమాత్రం గానేవీటి కేటాయింపులు పెంచడంతో పాటు, ప్రజా ఆరోగ్యం కోసం డీజీపీలో 3 శాతం, విద్యకు 6 శాతం కేటాయింపులు పెంచాలి. ఆహార సబ్సిడీని పెంచి ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు అర్జెంటు సవర్ణ చేయకపోతే రానున్న కాలంలో పోరాటాలను కుదురుతం చేస్తామని హెచ్చరించారు హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహాధర్నను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ %వీజూతీసి% జిల్లా ప్రధాన కార్యదర్శి వపే ఏ షాల గంగాధర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నన్నేసాబ్ , విజయ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




## న్యూ హరిజోన్స్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ..!!!

**సూర్య-ముప్కాల్**

ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ ముప్కాల్ కు చెందిన న్యూ హరిజోన్స్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రావిలాస్ శనివారం రోజు తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 3న నిర్వహించిన పరీక్షల్లో పాఠశాల నుండి 21 మంది విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపుతూ జాతీయ స్థాయి ఒలంపియాడ్ కు ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రత్నాకర్, అధ్యాపక బృందం శైలజ, రుచిత, వినీల తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం..

**సూర్య రాజంపేట**



దోమకొండ మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో 'జీవితంలో లక్ష్యాలు మరియు సవాళ్లు' అనే అంశంపై ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, స్పీకర్ రమేష్ చైతన్య విద్యార్థులకు ఉపన్యాసం ఇచ్చారు.విద్యార్థులకు పరీక్షల్లో అనుసరించవలసిన వ్యూహాలు, జ్ఞాపకశక్తి పెంపొందించుకునే చిట్కాలు, ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, నైతిక విలువలు, జీవన నైపుణ్యాలు గురించి అవగాహన కల్పించారు. అయితే, కొంతమంది యువత సినిమా హీరోల పట్ల వెర్రి అభిమానం చూపించి ప్రాణాలు కోల్పోతున్నారు అని పేర్కొంటూ, తల్లిదండ్రులను అభిమానించాలి, ప్రేమించాలి కానీ సినిమా హీరోలను కాదు అని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్, డ్రగ్స్, చెడు వ్యసనాల నుంచి దూరంగా ఉండాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పిరికితనం వదిలి ధైర్యంగా ముందుకు సాగాలని, జీవితంలో ఏదో ఒకటి సాధించాలని చెప్పారు. ఎవరైనా డ్రగ్స్ వాడినా లేదా వ్యసనానికి గురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని, కౌన్సెలింగ్ ద్వారా మార్గదర్శనం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధా లక్ష్మి, ఉపాధ్యాయులు బాలకిషన్, హరికృష్ణ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బీజేపీ విజయోత్సవ సంబరాలు..!!

**సూర్య-ముప్కాల్**

27 సంవత్సరాల తర్వాత దేశ రాజధాని న్యూ ఢిల్లీలో బీజేపీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోని అధికారంలోకి రావడం పట్ల శనివారం రోజు సాయంత్రం ముప్కాల్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ నుంచి శివాజీ విగ్రహం వరకు పాదయాత్ర చేపట్టి టపకాయలు కాలుస్తూ సంబ రాలు చేసుకున్నారు. అనంతరం బీజేపీ అధ్యక్షుడు గడ్డం సంతోష్ రెడ్డి మాట్లాడుతూ అప్ పార్టీ 12 యేండ్ల పాటు అధికారంలో ఉంటూ రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీలేదని అన్నారు. అప్ నేత కేజ్రీవాల్ లిక్కర్ స్కామ్, వాటర్ స్కామ్, అవినీతి కేసుల్లో చేసిన మోసాలకు ఢిల్లీ రాష్ట్ర ప్రజలు అట్టి పార్టీని తిరస్కరించి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారులి..

## ఈ నెల 12 న - అండర్ 14, 16,18,20, సంవత్సరాల బాలబాలికల ఎంపిక.

**సూర్య - మోపాల్**

నిజామాబాదు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 14,16,18,20, సంవత్సరాల బాల బాలికల ఎంపికలు ఈ నెల 12వ తేది ఉదయం 9 గంటలకు నాగారం లోని రాజారామ్ స్టేడియం లో ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని అధ్యక్ష, కార్యదర్శులు రత్నాకర్ నరాల, రాజాగౌడ్ తెలియజేసారు. ఫిబ్రవరి 18 మరియు 19వ తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వాహంచబోయే రాష్ట్ర స్థాయికి 25మంది అథ్ల ట్స్ ని ఎంపిక చేసి పంపడం జరుగుతుందని తెలియ జేశారు. అండర్ 14 బాలబాలికలకు తయాతిలిన్ ఇవేంట్స్ లో ఏ. బి. సి. గ్రూపుల్లో ఎంపికలు చేయడం జరుగుతుంది. 16,మరియు 20 సంవత్సరాల బాలబా లకు 400 మీటర్ల పందెం, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావలిన్ త్రో, లాంగ్ జెంప్, హై జెంప్, ఇవేంట్లలో ఎంపికలు నిర్వహించడం జరుగుతుంది. అండర్ 18 బాలబాలికలకు 100,200,400,1000, మీటర్లు, లాంగ్ జెంప్, హై జెంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావలిన్, పార్టిస్పేషన్ చేసిన ప్రతి అథ్లెట్ కి పార్టిస్పేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడును. ఈ నెల 11వ తేది ఉదయం 12గంటల లోపు వంద రూపాయల ఎంట్రీ పీజు చెల్లించి రిజిస్టేషన్ చేసుకోగలరు. రిజిస్ట్రషన్ చేసుకున్న వారికి మాత్రమే పార్టిస్పేషన్ సర్టిఫికెట్ ఇవ్వ బడును ఇతర వివరాలకు 9989040776 నెంబర్ కు సంప్రదించగలరు.

## ఢిల్లీ గెలుపుతో కాషాయ నేతల సంబరాలు..

**సూర్య- నవీపేట్**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని. ఢిల్లీ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఢిల్లీ మాదే గల్లి మాదే అనే నినాదంతో ప్రజలలోకి వెళ్లి అన్ని స్థానాల్లో విజయ విజయడంకా మోగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు బందెల ఆనంద్, నాగభూషణ్, సొసైటీ డైరెక్టర్లు గణేష్, బాలగంగాధర్, రాము, శక్తి కేంద్ర ఇన్చార్జీలు నీరడి భూషణ్, బునది ప్రవీణ్, గోపాల్, మహేష్, సాయినాథ్, అజయ్, పురుషోత్తం పాల్గొన్నారు.

## డిల్లీలో భాజపా గెలుపు..పార్టీ శ్రేణుల సంబరాలు

**సూర్య మాక్లూర్**



డిల్లీ ఎన్నికల్లో బీజేపి మెజార్టీ స్థానాలు సాధించడంతో మాక్లూర్ కేంద్రంలో బీజేపీ నాయకులు సంబ రాలు చేసుకున్నారు.టపాసులు కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు.మండల పార్టీ అధ్యక్షురాలు మాదారి మమత మాట్లాడుతూ ఆప్ అవినీతి ప్రభుత్వానికి డిల్లీ ప్రజల సరైన గుణపాఠం చెప్పారన్నారు.దేశ రాజధాని ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంపై మరోసారి విశ్వాసాన్ని వ్యక్తం చేశారన్నారు.ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లేదని.. భాజపాకు ఏ పార్టీ కూడా సాటిరాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్,అనిల్,సురేశ్,రాజేశ్వర్,రవి యాదవ్, గంగారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ను సన్మానించిన మాజీ జెడ్పీటిసి

**సూర్య నాగిరెడ్డి పేట్**



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ను బిఆర్ఎస్ పార్టీ మాజీ సీఎం కేసీఆర్ విప్ ఇచ్చినందున నాగిరెడ్డిపేట మండల మాజీ జడ్పీటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్లో కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు.స్థానిక సంస్థ ఎన్నికల్లో మరియు పార్టీ బలోపేతం చెందేందుకు తనవంతు భాగంగా కృషి చేయాలని మాజీ జెడ్పీటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే వివేక్ను కోరారు.

## నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పై అవగాహన

**సూర్య రెంజల్**

మండలంలోని నీలా, వీరన్న గుట్ట, రెంజల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు నూలి పురుగుల నిర్మూల కార్యక్రమం పై వైద్యాధికారి వినయ్ కుమార్ అవగాహన కల్పించారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు జాతీయ నూలి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ... మల విసర్జన చేసిన తర్వాత నూలి పురుగుల వలన రక్తహీనత, పోషకాహార, శారీరక లోపం, మానసిక అభివృద్ధి లేకపోవడం జరుగుతుందని తెలిపారు. 01నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు మాత్రను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో, ప్రైమరీ పాఠశాలలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్ కుమార్, రవీందర్, ప్రధానోపాధ్యాయులు భూమయ్యప్ప, ఈశ్వర్, అనురాధ, పిఆర్టియు మండల అధ్యక్షుడు, కార్యదర్శి సోమలింగం గౌడ్, కిషోర్, ఆయ పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఆరోగ్య కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ టీచర్లకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పిస్తా

## - పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య బోధన్**

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకు ఆరోగ్య ఉద్యోగ భద్రత ప్రభుత్వం నుండి వచ్చే విధంగా వారికి భరోసా కల్పిస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.. శనివారం బోధన్ పట్టణంలో పట్టభద్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.. బోధన్ పర్యటనకు విచ్చేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో 500 మంది యువతతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు.. భారీ క్రేన్ సహాయంతో గజమాలవేసి ఘనంగా సన్మానించారు.. అనంతరం బోధన్ పట్టణంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని దేశం మొత్తం



ఎన్నికల వైపే చూస్తుందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిస్తే ఆ ప్రభావం ఎన్నికల్లో సులువు అవుతుందని వెల్లడించాడు... విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనకు కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకముంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినందుకు ఏఐసీసీ పెద్దలకు రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని.. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను భారీ మెజారిటీతో గెలిచి ఎమ్మెల్సీ సీటు బహుమతిగా ఇస్తానని పేర్కొన్నారు.. రాజకీయాల్లో నూతన ఉరవడి సృష్టించేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు.. తనను కార్పొరేట్ శక్తులు అని తన ప్రత్యర్థులు విష ప్రచారం చేస్తున్నారని.. ఈ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.. ఒక సామాన్యమైన నిరుపేద వ్యవసాయ కుటుంబంలో పుట్టి ఒక సైకిల్ పైన చిన్న ట్యుటోరియల్ ఏర్పాటు స్థాపించి జీవిత ప్రయాణానికి ప్రారంభించామని ఒక మ్యాథమెటిక్స్ టీచర్ గా తన ప్రస్తావన మొదలైందని స్వయంకృషితో పిల్లల మనసు దోచుకుని అభివృద్ధి చెందినట్టు వెల్లడించారు.. తన 54 సంవత్సరాల కాలంలో 54 విద్యాసంస్థలు నెలకొల్పి 5 వేల మంది కీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు.. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, గంగా శంకర్ తహేర్ బాయ్ కిషోర్ రాజిరెడ్డి సూర్య ప్రకాష్ ఎమ్మెస్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...!!!

**ముప్కాల్**



బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజు ఉదయం బాధిత లబ్ధిదారుల కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్కు భూమేశ్వర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న 6 గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి చెక్కులు మంజూరు కావడంతో అందజేసమన్నారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సామ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గద్దల రమేష్, ముఖిద్, ఏలేటి గంగాధర్, లింగపురం చిన్నయ్య, రాజేందర్, కన్నయ్య, హెూటల్ నర్సయ్య పాల్గొన్నారు..

## సీఎం, ప్రభుత్వ సలహాదారు చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరియు బీసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 46% రిజర్వేషన్లు కల్పించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి బీసీ సంఘాల నాయకులు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ధర్మయ్య, తిప్పాపూర్ బీసీ సంఘ అధ్యక్షుడు కొండ సాయిలు, ఆలయ కమిటీ చైర్మన్ మల్లుపేట భూమయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సిద్ధిరాములు, గ్రామ మాజీ సర్పంచ్ స్వామి, అన్ని బీసీ సంఘాల అధ్యక్షులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీజీసీజీటీఏ డైరీ ఆవిష్కరణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్

**సూర్యకామారెడ్డి**



స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కామారెడ్డి లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ చేతుల మీదుగా శనివారం రోజున టీజీసీజీటీఏ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ మాట్లాడుతూ అధ్యాపకులు సమన్వయంతో పనిచేసి కళాశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. కిష్టయ్య, సంఘ బాధ్యులు పి. రాములు, డాక్టర్ గణేష్, డాక్టర్ జి. శ్రీనివాసరావు, ఖాదర్ ఉన్నిసా బేగం, అంకం జయప్రకాష్,రాజశ్రీ, శ్రీవల్లి, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ గెలుపుతో ఎల్లారెడ్డిలో బిజెపి నాయకుల సంబరాలు

**సూర్య ఎల్లారెడ్డి,**

ఢిల్లీ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ అధిక మెజారిటీ గెలుపుతో, ఎల్లారెడ్డి మండల భారతీయ జనతా పార్టీ నాయకులు శనివారం గాంధీ చౌక్ వద్ద టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. 27 సంవత్సరాల తర్వాత బిజెపి పార్టీ ప్రభుత్వాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు అవుతున్న సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బిజెపి నాయకులు పటాకులు పేల్చి, మిఠాయిలు పంచుకొని, సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ గెలుపు ఖాయమని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దేడ్ల నర్సింలు, పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటి రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే, మర్రి బాలకిషన్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, కుశల కంటి శంకర్, , మాజీ మండల అధ్యక్షుడు కుశల కంటి సతీష్ ,కోవూరి బాల్ రాజ్, వంగపల్లి కాశినాథ్ గుప్తా, మర్రి బాలయ్య, పోచయ్య, శివ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శిగా సురేష్

**సూర్య కామారెడ్డి టౌన్**



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత సంఘం ఆధ్వర్యంలో ఈనెల ఫిబ్రవరి 4 5 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ కేంద్రంలో పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నిర్వహించడం జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్లో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సురేష్ ని రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల అసమాన త్యాగాల మీద ఏర్పడిన విద్యార్థి సంఘం తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను ఇచ్చినందుకు విద్యారంగ సమస్యలపై ప్రజా సమస్యలపై కార్మిక సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తానని సురేష్ పేర్కొన్నారు. అంతేకాకుండా మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు విద్యార్థుల ఫీజుబకాయలు ఇవ్వకపోవడం ప్రభుత్వ వసతి గృహాలలో మెనూ ప్రకారం నిధులు విడుదల చేయకుండా విద్యార్థులను పౌష్టికాహారానికి దూరం చేయడం సరికాదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తమ విధానం మార్చుకోకపోతే విద్యార్థులు అందరిని చైతన్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## కామారెడ్డి వెల్మ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా లోయపల్లి నర్సింగరావు పద్మనాయక వెల్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన. కార్యక్రమంలో శనివారం రోజున వెలమ బంధువులందరూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాంధ్ర మధుసూదన్ రావు. ఉపాధ్యక్షులుగా గౌరనేని మధుసూదన్ రావు. జలగం సుజాత రావు. ప్రధాన కార్యదర్శిగా రాజగంభీరావు కోశాధికారిగా తెలియని రాజేశ్వరరావు. మరియు ఇతర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా నిన్ను కోవడం జరిగింది ఇటి కార్యక్రమంలో లోయపల్లి నరసింహారావు. గడీల బాబురావు ఐలేని రవీందర్రావు. సంజీవరావు. దామోదర్ రావు ఇతర ముఖ్య. వెలమ బందులు పలు గ్రామాల నుండి వచ్చి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లోయపల్లి నర్సింగరావు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులందరికీ కృతజ్ఞతలు. తెలియ జేశారు. రాజకంబి రావు మాట్లాడుతూ వెల్మ బంధావులంతా. ఒక తాటిపై ఉండాలని వెలుమాలో నిరుపేద కుటుంబాలకు. కామారెడ్డివెల్మ అసోసియేషన్ నుంచి. ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని తెలియజేశారు.



## సేవే పరమావధిగా అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

### - పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రం, బిక్కునూర్ మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన ట్రస్మా బలపరిచిన పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టభద్రులను ఉద్దేశించి మాట్లా డుతూ ఇప్పటివరకు ఎంతోమంది పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నుకోబడి పట్టబద్రులను పట్టించుకున్న పాపాన పోలేదని నిన్న మొన్న వచ్చి పట్టభ( దులకి ఇది చేస్తాం అది చేస్తామని మోసం చేస్తున్నారని 22 సంవత్సరా లుగా ప్రజాసేవలో ప్రజా సమస్య లో పట్టబదుల సమస్యలను పరిష్కరిం చుతో వారి శ్రేయస్సుకై కృషి చేస్తున్న వ్యక్తినని పట్టబద్రులు ఆలోచించి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే పట్టబద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రులకు అవసరమైన లైబ్రరీలను అభివృద్ధికి కృషి చేస్తానని ఈ రోజుల్లో పెదదారులు పడుతున్న యువతను ప్రోత్సహించడానికి రిసోర్స్ సెంటర్లో ఏర్పాటు చేసి వాటి ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు ట్రస్మా అనే సంఘాన్ని స్థాపించి 22 సంవత్సరాలుగా సేవలందిస్తున్నానని ఒక్కసారి అవకాశం ఇవ్వండి మార్పు చేసి చూపిస్తానని అన్నారు.

## మార్కండేయ ఆలయంలో సిసి బెడ్ నిర్మాణ పనులు ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ గ్రామంలో మార్కండేయ ఆలయ ఆవరణలో శనివారం బిజెపి నాయకులు సిసి బెడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు తేలు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఎన్నిక లకు ముందు పద్మశాలి సంఘ సభ్యులకు ఇచ్చిన హామీ మేరకు ఆలయ ంలో నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. ఈ సంద´ర్భంగా ఎమ్మెల్యేకు పద్మశాలి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏనుగు శ్రీధర్ రెడ్డి,బిజెపి గ్రామ అధ్య క్షుడు అనిల్ కుమార్ , జోగు శివరాజు, బురిగారి నర్సింలు, కామినేని సంతోష్ రెడ్డి, మోతే అంజన్ రెడ్డి, సిద్దు కార్యకర్తలు, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు

## త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక డ్రైవ్

### - లింగంపేట్ ఎంపీడీవో నరేష్

**సూర్యలింగంపేట**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు ఎంపీడీవో నరేష్ తెలిపారు. శనివారం మండలంలోని మోతే, నల్లమడుగు పెద్ద తండా, నల్లమడుగు గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలని గుర్తించామన్నారు. త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఎప్పటి కప్పుడు త్రాగునీటి సరఫరా పై దృష్టి పెట్టాలని సూచించారు. వీరి వెంట ఎంపీఓ మలహరి,వివిధ గ్రామాల కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# కామారెడ్డిలో రెండు కోట్లకు పైగా ఐపి పెట్టి వ్యాపారి కుచ్చుటోపి

- కొత్త బస్టాండ్ వద్ద మెగా మార్ట్ నిర్వాహకుడుచేసిన ఘనకార్యం
- వడ్డీ పేరుతో దుకాణంలో పనిచేసే సిబ్బందిని కూడా వదలని ఘనుడు
- డిస్ట్రిబ్యూటర్లకు కూడా కుచ్చుటోపి
- అప్పులిచ్చిన వారు సామాగ్రి ఇచ్చినవారు లబోదిబో మంటున్న వైనం
- కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘటన




**సూర్య కామారెడ్డి, ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఓ సూపర్ మార్కెట్ వ్యాపారి రెండు కోట్లకు పైగా అప్పులు చేసి కుచ్చుటోపి పెట్టి ఐపితో పరారయ్యాడు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో మెగా మార్ట్ సూపర్ మార్కెట్ పేరుతో గత ఆరు సంవత్సరాల క్రితం కామారెడ్డికి చెందిన అబీబ్ అనే వ్యక్తి స్మార్ట్ మెగా మార్ట్ సూపర్ మార్కెట్ ను నెలకొల్పారు. సూపర్ మార్కెట్ను చూసిన పలువురు అబీబ్ వ్యాపారం కోసం అని అప్పులు చేశాడు. రెండు కోట్లకు పైగా అప్పులు చేసి నెల నెల వడ్డీలు చెల్లిస్తూ నమ్మకాన్ని కలిగించాడు. అలాగే సూపర్ మార్కెట్ కు కావాల్సిన వస్తువులను డిస్ట్రిబ్యూటర్ల వద్ద తీసుకొని దినసరిగా డబ్బులు చెల్లించేవాడు. గత మూడు నెలలుగా సూపర్ మార్కెట్ నడవడం లేదంటూ వచ్చిన వారికి ఎంతో కొంత ఇస్తూ నమ్మిస్తూ తనకు బాకీ ఇచ్చిన వారికి ఐపి పెట్టి బిచానా ఎత్తేశాడు. గత 20 రోజులుగా మెగా సూపర్ మార్కెట్ తెరువకపోవడంతో డిస్ట్రిబ్యూటర్లు అప్పులు ఇచ్చినవారు ఫోన్ చేయగా అందుబాటులో లేకుండా అజ్ఞాతంలోకి వెళ్లారు. తీరా డబ్బులు ఇచ్చిన వారికి ఐపి నోటీసులను పంపడంతో అభి బ్ అసలు రంగు బయటపడింది. తమను నమ్మించి తమకే టోకరా పెట్టాడని అప్పులు ఇచ్చిన వారు లబోదిబోమంటున్నారు. అభిబ్ తన కుటుంబంతో పాటు అజ్ఞాతంలోకి వెళ్లాడు. ఎక్కడికి వెళ్ళాడు ఎక్కడ ఉన్నాడు అనే విషయాలు మాత్రం బయటకు రావడం లేదు. సూపర్ మార్కెట్ కు వస్తువులను సరఫరా చేసిన డిస్ట్రిబ్యూటర్లు పట్టణ కిరాణా వర్తక సంఘం అధ్యక్షుని వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నారు. తమకు బకాయి పడిన డబ్బుల విషయాన్ని సదరు వ్యాపార సంగం నేత సుకుమార్ గౌడ్ కు వివరించడంతో పోలీసులకు సమాచారం అందించారు. శనివారం పోలీసులతో వచ్చి మెగా మార్ట్ తాళాలు తీయగా అందులో నీ ఫర్నిచర్ తో పాటు విలువైన వస్తువులు లేవు. పథకం ప్రకారమే సూపర్ మార్కెట్ వ్యాపారి అభిబ్ కుచ్చుటోపి పెట్టి వెళ్లారని డిస్ట్రిబ్యూటర్లు అప్పులిచ్చిన వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిపాటి సామగ్రి ఉన్న వాటిని డిస్ట్రిబ్యూటర్లు అందిన కాడికే లెక్క అన్న విధంగా ఉన్న వందల రూపాయల విలువ చేసే వస్తువులను తీసుకెళ్లారు. గత 20 రోజుల క్రితమే సూపర్ మార్కెట్ నిర్వాకుడు హబీబ్ దుకాణంలో ఉన్న వస్తువులతో పాటు ఉడాయించినట్లు తెలుస్తోంది. గతంలో పలువురు ఫైనాన్స్ వ్యాపారులు ఇదేవిధంగా కోట్ల రూపాయలకు కుచ్చుటోపి పెట్టి ఐపీలు పెట్టి అడ్రస్ లేకుండా పోయిన వారు కొందరైతే మరికొందరు కొన్ని ఏళ్లపాటు ఎక్కడో ఉండి తిరిగి వచ్చి కామారెడ్డి లో ఉంటూనే తాము ఫైనాన్స్ వ్యాపారంలో నష్టపోయామని చెప్పుతో కాలం వెళ్లదీస్తున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇప్పటివరకు కోట్లలో ఐపీ లు పెట్టి పరారైన వ్యాపారుల తీరు పై చర్చించు కొంటున్నారు. గతంలో సైతం సూపర్ మార్కెట్ వ్యాపారి ఇలాగే రెండు కోట్లకు అప్పులు చేసి సామాగ్రి అంత అలాగే వదిలి వెళ్ళిన ఉదంతం ఉండగా ఈసారి సామాగ్రితో సహా బిచానా ఎత్తివేసి అప్పులు ఇచ్చిన వారికి ఐపి నోటీసులు పంపి అడ్రస్ లేకుండా వెళ్లిన మెగా మార్ట్ సూపర్ మార్కెట్ నిర్వా హకుడు అభిబ్ తన షాపులో నెలసరి వేతనం పై పని చేసిన ఓ మహిళ కార్మికురాలు కు చెందిన రెండు తులాల బంగారం సైతం అప్పుగా తీసుకొని బిచాన ఎత్తివేశాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలకలం రేపుతుంది.



## ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఫీల్డ్ విజిట్ లో ఎంతో అవగాహన పెంచుకున్న వైనం

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివ నగర్ విద్యార్థులు ఫీల్డ్ విజిట్లో భాగంగా రుద్రూర్లో గల కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. అక్కడ ప్రొఫెసర్ శ్రీకాంత్ విద్యార్థులకు హార్టికల్చర్ లో నూతన సాగు పద్ధతులు ఆర్గానిక్ వ్యవసాయం సంబంధించిన అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.వర్మీ కంపోస్ట్ తయారీ విధానం పై కూడా అవగాహన కల్పిం చారు. అక్కడినుండి అక్బర్ నగర్ లోని ప్రకృతి చికిత్స ఆలయాన్ని సందర్శి ంచారు. ఇక్కడ విద్యార్థులు మంచి ఆహార పద్ధతులు ఆరోగ్య సూత్రాల గురించి తెలుసుకున్నారు. ఫీల్డ్ విజిట్లో భాగంగానే మరి కొంతమంది విద్యార్థులు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు. రాష్ట్రపతి గారు సంవత్సరములో ఒకసారి 10 నుంచి 15 రోజుల పాటు ఇక్కడ విడిది చేసి దక్షిణాది రాష్ట్రాల ప్రజల సమస్యలను తెలుసుకోవటానికి ఇక్కడికి వస్తారనివిద్యార్థులు తెలుసుకుంన్నారు.వీటితోపాటు మరెన్నో విషయాలను విద్యార్థులు అవగాహన చేసుకున్నారు. ఈ ఫీల్డ్ విద్యార్థులకు ఎంత గానో ఉపయోగపడింది వారు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ప్రత్యక్షంగా అవగాహన పొందడానికి ఈ ఫీల్డ్ ట్రిప్ ఉపయోగపడింది



## ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి అధ్యక్షునిగా విద్య రవి కుమార్

**- ఏకగ్రీవంగా ఎన్నుకున్న పద్మశాలీలు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలిఅధ్యక్షునిగా విద్య రవికుమార్ నేత ను శనివారం ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘ సభ్యులు శ్రీ భక్త మార్కండేయ సంఘ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శనివారం తెలిపారు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎల్లారెడ్డి ప్రధానకార్యదర్శి గా పద్మకాశిరమ్ నేత, కొల్చల్మే చందు నేత, గుజ్జరి లక్ష్మీనారాయణ నేత, పద్మ బాలకిషన్ నేత, కోశాధికారి గా గూడరామకృష్ణ నేత, ఉపాధ్యక్షులుశేర్ల సోమేశ్వర్ నేత, తమ్మల శ్యాంసుందర్ నేత,మూడ దుర్గయ్య నేత,నాగుల నర్సింహులు నేత,సహాయ కార్యదర్శి గా తాటిశెట్టిశ్రీనివాస్ నేత,బిల్ల శ్రీనివాస్ నేత,దేశపతి కృష్ణమూర్తి నేత, కొంక ఆంజనే యులు నేత,దిడ్డి అంజయ్య నేత,న్యాయసలహదరులు, నామ శ్రీకాంత్ నేత, ముఖ్య సలహాదారులు నాగుల యాదగిరి నేత, అన్నం దయానందం నేత,గుజ్జరి శంకర్ నేత,ఆడిటర్లు గా గోస్కె బాలకిషన్ నేత, సిరిమల్లె రాజు నేత, డైరెక్టర్లు పద్మ శ్రీనివాస్ నేత,సామల వెంకటేశం నేత,చిలువరి రాజు నేత,సామల మోహన్ నేత,కైరం కొండ అంబయ్య నేత,చింతవార్ శంకర్ నేత లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఢిల్లీ గెలుపుతో కాషాయ నేతల సంబరాలు..

**సూర్య- నవీపేట్**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ విజయాన్ని సొంతం చేసుకోవడ ంతో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని. ఢిల్లీ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఢిల్లీ మాదే గల్లి మాదే అనే నినాదంతో ప్రజలలోకి వెళ్లి అన్ని స్థానాల్లో విజయ విజయడంకా మోగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు బందెల ఆనంద్, నాగభూషణ్, సొసైటీ డైరెక్టర్లు గణేష్, బాలగంగాధర్, రాము, శక్తి కేంద్ర ఇన్చార్జీలు నీరడి భూషణ్, బునది ప్రవీణ్, గోపాల్, మహేష్, సాయినాథ్, అజయ్, పురుషోత్తం పాల్గొన్నారు.

## క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజ్ మొదటి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య ఆర్మూర్ టౌన్**




క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి క్షత్రియ పూర్వ విద్యార్థుల సమ్మేళనం [Alumni Meet-2025] ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సెమినార్ హాల్లో అత్యంత ఉత్సాహంగా జరగగా, అతిథులుగా డా.శంకర్ ఛటర్జీ, గరిగిపాటి శ్రీనివాసు, డా.రామ సావిత్రి డబ్బేరు, సౌమిత్రి లక్ష్మణాచార్య పాల్గొన్నారు. క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులు కళాశాల వెన్నెముక లాంటివారు. కళాశాల భవిష్యత్తు, ప్రత్యేకతలు, పేరు ప్రతిష్ట అన్నీ వారి పనితీరుపై ఆధారపడి ఉంటాయి. గత సంవత్సరం, అనేక మంది విద్యార్థులు క్షత్రియ కళాశాల నుంచి విద్యను అభ్యసించి వివిధ రంగాలలో స్థిరపడినందుకు గర్వంగా ఉంది. వారు సంస్థకు మంచి పేరు తెచ్చారు." అని అభిప్రాయపడ్డారు. అనంతరం డా. శంకర్ ఛటర్జీ మాట్లాడుతూ IIT, IIM, అమెరికా యూనివర్సిటీలతో పాటు, అనేక అంతర్జాతీయ సంస్థల్లో క్షత్రియ పూర్వ విద్యార్థులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈ స్ఫూర్తితో, వెనుకబడిన గ్రామాలను దత్తత తీసుకొని, అక్కడి ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి. తద్వారా, కళాశాలకు గొప్ప పేరు తెచ్చే అవకాశం ఉంటుంది అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. R.K. పాండే మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తాము. పూర్వ విద్యార్థులు మరియు కళాశాల మధ్య ఒక మైత్రి వంతెనను నిర్మించడమే మా లక్ష్యం. ఈ సమ్మేళనాలు విద్యార్థుల సహకారాన్ని పెంచి, వారి అభ్యున్నతికి తోడ్పడతాయి." అని తెలిపారు. Alumni Coordinator కిరణ్ కుమార్ ఆల్గాట్ మాట్లాడుతూ "ఈ సంవత్సరం మరో రెండు అలుమ్ని మీట్ కార్యక్రమాలు నిర్వహించాలని యోచిస్తున్నాం. ఈ కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు."అని అన్నారు.ఈ సందర్భంగా, పూర్వ విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.






## భిక్కనూర్‌లో బిజెపి నాయకుల సంబరాలు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలో స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద శనివారం బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఢిల్లీలో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు ఏ ఎన్నిక వచ్చిన బిజెపి విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, పార్టీ నాయకులు యాదగిరి గౌడ్, నరేందర్ రెడ్డి, నర్సింలు, జైపాల్ రెడ్డి, తిరుమలేష్, విలాస్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పైడి రాజశేఖర్ రెడ్డి, నాయకులు ఏక్ నాథ్, బాల్ లింగం, మండల బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఢీల్లి లో బిజెపి నెరవేర్చుకున్న 27 ఏళ్ల కళ...!

**- బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పికె**

**సూర్య ఎల్లారెడ్డి**



27 ఏళ్ల తర్వాత భారతీయ జనతా పార్టీ అధికారంలోకి కొలువుతీరబోతుందని,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పికె అన్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పికె శనివారం సాయంత్రం మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుండి ఢీల్లీలో అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వ ఆగడాలను అరికట్టడానికి ముందుకు వచ్చిన ఢీల్లి ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ పథకాలు బిజెపి ని గెలిపించాయని అదే ఢీల్లి ఎన్నికల సమయ ంలో పార్టీ గెలుపునకు కృషి చేసిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలి పారు. భవిష్యత్ అంత బారతీయజనతాపార్టీదే తెలంగాణలో జరగబోయే అన్ని ఎన్నికలో బిజేపీ విజయం సాధించేలా కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని డిల్లీలో విజయం సాధించడం వల్ల నూతన ఉత్తేజం నింపుతుంది అని అన్నారు.